# ‘పల్లా’ అభ్యర్థిత్వాన్ని బలపర్చాలి



జనగామ పట్టణంలోని 26వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి సతీమణి నీలిమా, బీఆర్ఎస్ నాయకులు

- జనగామ పట్టణంలో పల్లా సతీమణి నీలిమ విస్తృతంగా ఎన్నికల ప్రచారం
- 26, 27, 22వ మున్సిపల్ వార్డుల్లో ఇంటింటికీ వెళ్లి ఓట్ల అభ్యర్థన
- కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి

జనగామ, నవంబర్ 4 (నమస్తే తెలంగాణ) : బీఆర్ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి సతీమణి నీలిమ రెండు రోజులుగా అటు చేర్యాల, ఇటు జనగామ మున్సిపాలిటీల్లో విస్తృతంగా పర్యటిస్తూ జనంలోకి వెళ్తున్నారు. తీవ్ర గొంతు ఇన్ఫెక్షన్‌తో పల్లా హైదరాబాద్‌లో చికిత్స పొందుతుండగా, ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ మేరకు ఆయన సతీమణి నీలిమ, కుమారుడు అనురాగ్ రెడ్డి ప్రచారంలో పాల్గొంటున్నారు. జనగామ గడ్డపై మరోసారి గులాబీ జెండా ఎగరవేసి సత్తా చాటేందుకు కుటుంబ సభ్యులు భాగస్వాములవుతున్నారు. ఇప్పటికే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి పల్లెలు, పట్టణంలో ఒక విడత ప్రచారాన్ని హోరెత్తించగా, ఆయనకు మద్దతుగా సతీమణి, తనయుడు రంగంలోకి దిగాడు. బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలుపును కాంక్షిస్తూ శనివారం జనగామ పట్టణంలో ఆయన సతీమణి నీలిమ నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి అపూర్వ స్పందన లభించింది. మహిళలు బోనాలతో పల్లా సతీమణికి స్వాగతం పలకగా, డప్పుచప్పుళ్లు, మేళతాళాలతో ఇంటింటి ప్రచారం జోరుగా సాగింది. కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని మహిళలు, వృద్ధులు, వికలాంగుల వద్దకు వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. మున్సిపల్ పరిధిలోని 26, 27, 22వ వార్డుల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ జమున, వైస్ చైర్మన్ మేకల రామ్‌ప్రసాద్, కో-ఆప్షన్ సభ్యురాలు ఉల్లెంగుల నవ్య, ఆయా వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు బండ యాదగిరిరెడ్డి, పోకల లింగయ్య, వెన్నం సత్యనిరంజన్‌రెడ్డి, రాజు, జైన రమేశ్, బిజ్జాల నవీన్, గుర్రం నాగరాజు, మహిళా నాయకులు వెన్నం శ్రీలత, చెంచారపు పల్లవి, కొలగాని కావ్య, చొల్లేటి వనజ, మున్సిపల్ కౌన్సిలర్లు బండ పద్మ, సుధా, స్వరూప, పాక రమతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ‘గుర్తుల గుర్తుంచుకో.. కారును గుర్తుంచుకో’ అంటూ నీలిమ గడపగడపనూ తడుతూ వృద్ధులను ఆత్మీయంగా పలుకరిస్తూ, యువతకు దిశానిర్దేశం చేస్తూ జనంతో మమేకమవుతున్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలతోపాటు చేపట్టబోయే పనులను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తే జనగామ పట్టణ రూపురేఖలు మారుతాయని చెబుతున్నారు. జనగామ నుంచి రాజేశ్వర్‌రెడ్డి అభ్యర్థిత్వాన్ని బలపరిస్తే ముచ్చటగా మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని తెలిపారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి మొదటి నుంచి కష్టపడే వ్యక్తి అని, ప్రతి గ్రామం, పట్టణానికి ఏ అవసరాలు ఉన్నాయో తెలుసుకుని పరిష్కరిస్తారని తెలిపారు. ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేర్చి మీ అందరి మెప్పు పొందుతారని ఆశిస్తున్నానని, మీరంతా పల్లా రాజేశ్వర్‌రెడ్డి, సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని బలపర్చాలని కోరారు. ఈ సందర్భంగా బోనాలతో మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. కూరగాయలు అమ్మే మహిళలు, బీడి కార్మికులకు దగ్గరకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.



అక్కారంలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్

## కేసీఆర్‌కు భారీ మెజార్టీని కానుకగా ఇవ్వాలి

గజ్వేల్, నవంబర్ 4 : గజ్వేల్ రూరల్ మండలం నుంచి కేసీఆర్‌కు భారీ మెజార్టీని కానుకగా ఇవ్వడం కోసం ప్రతిఒక్కరూ కృషిచేయాలని ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ సూచించారు. శనివారం మండల పరిధిలోని అక్కారంలో మండల అధ్యక్షుడు బెండె మధుతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్‌ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసిన కేసీఆర్‌కు మనమంతా అత్యధిక మెజార్టీని అందివ్వాలని, అప్పు డే ఆయనకు గౌరవం పెరుగుతుందన్నారు. ప్రతి గ్రామాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపిన కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎంగా చూడాలని, అందుకు ప్రతిఒక్కరూ సంక్షేమ పథకాలను గడపగడపకూ తీసుకెళ్లి ఓటర్లకు వివరించాలన్నారు. గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రతి రైతుకు ఇస్తున్న రైతుబంధు, రైతుబీమా, ఆసరా పింఛన్ల గురించి తెలియజేయాలన్నారు. కేసీఆర్ నిర్మించిన ప్రాజెక్టుతోనే సాగు విస్తీర్ణం పెరిగిందని, రైతులు పంటలు పండించుకునే అవకాశం వచ్చిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అమరావతి, జడ్పీటీసీ మల్లేశం, వైస్ ఎంపీపీ కృష్ణగౌడ్, ప్యాక్స్ చైర్మన్ వెంకటేశంగౌడ్, రైతుబంధు సమితి సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, రాజిరెడ్డి, వెంకటనర్సింహారెడ్డి, రఘుపతిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, చిన్నమల్లయ్య, సర్పంచ్ బాలచంద్రం, ఎంపీటీసీ ఆంజనేయులు, నాయకులు రమేశ్‌గౌడ్, రామగౌడ్, శివకుమార్ పాల్గొన్నారు.

**కాంగ్రెస్, బీజేపీల నుంచి బీఆర్ఎస్‌లోకి..**

గజ్వేల్ మండల పరిధిలోని శేర్‌పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు గజ్వేల్‌లో ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మండల అధ్యక్షుడు బెండె మధు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై గ్రామాల్లోని యువకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కృష్ణగౌడ్, ఎంపీటీసీ జ్యోతిస్వామి, గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## ధూళిమిట్ట మండలంలో రేపు ‘పల్లా’ ప్రచారం

మద్దూరు(ధూళిమిట్ట), నవంబర్ 4 : ఈనెల 6న(రేపు) ధూళిమిట్ట మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ జనగామ అభ్యర్థి డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మంద యాదగిరి తెలిపారు. శనివారం ధూళిమిట్ట మండలం కొండాపూర్‌లో బీఆర్ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ ఈనెల 6న ఉదయం 9 గంటలకు కూటిగల్ సమ్మక్క-సారలమ్మల గద్దెల వద్ద పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. రెడ్యానాయక్‌తండా, కూటిగల్, హనుమతండా, దుబ్బతండా, కొండాపూర్, బెక్కల, బైరాన్‌పల్లి గ్రామాల్లో పల్లా ఎన్నికల ప్రచారం కొనసాగనుందని తెలిపారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జి కృష్ణారెడ్డి, సర్పంచులు దుబ్బుడు దీపికావేణుగోపాల్‌రెడ్డి, బాదావత్ రేఖాశ్రీనివాస్, మాజీ జడ్పీటీసీలు నాచగోని పద్మాలక్ష్మణ్‌గౌడ్, పేరం భిక్షపతి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ బండి చంద్రయ్య, ఉపసర్పంచ్ బావు కనకయ్య, నాయకులు రాజు, కనకాచారి పాల్గొన్నారు.

## పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

కొండపాక(కుకునూరుపల్లి), నవంబర్ 4 : ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు కందూరి ఐలయ్య పార్టీశ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం కుకునూరుపల్లి మండలం రామచంద్రపురంలో సర్పంచ్ రెడ్డమైన కనకయ్య అధ్యక్షతన బూత్ కమిటీలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ గ్రామంలో 100 శాతం బీఆర్ఎస్‌కు ఓట్లు పడేలా కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలన్నారు. సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకొని గజ్వేల్‌ను మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మల్లేశం, నాయకులు పాల్గొన్నారు.

## పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలుపు ఖాయం

**జనగామ జడ్పీ చైర్మన్ సంపత్‌రెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న సంపత్‌రెడ్డి

మద్దూరు(ధూళిమిట్ట), నవంబర్ 4 : ఎన్నికల్లో జనగామ బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి లక్ష ఓట్ల మెజార్టీతో గెలుపొందడం ఖాయమని జనగామ జడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్‌రెడ్డి అన్నారు. శనివారం మద్దూరు మండలం అర్జున్‌పట్ల, వంగపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మేక సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ సమన్వయ కమిటీలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంపత్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేవన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు చెప్పే మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. సీఎం కేసీఆర్‌కు అత్యంత సన్నిహితుడైన పల్లా రాజేశ్వర్‌రెడ్డిని గెలిపిస్తే జనగామ నియోజకవర్గం సిద్దిపేట, గజ్వేల్ తరహాలో అభివృద్ధి చెందుతుందని చెప్పారు. పల్లా గెలుపు కోసం బీఆర్ఎస్ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో మద్దూరు బీఆర్ఎస్ ఇన్‌చార్జి పల్లా కరుణాకర్‌రెడ్డి, ఎంపీపీ బద్దిపడిగె కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమలతామల్లేశం, పీఏసీఎస్ చైర్మన్ తిరుపతిరెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు వంగ భాస్కర్‌రెడ్డి, సర్పంచులు బీంరెడ్డి మధుసూదన్‌రెడ్డి, గంగి భాగ్యలక్ష్మీశ్రీనివాస్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు కృష్ణారెడ్డి, సారయ్య, సీనియర్ నాయకులు పుట్ట వెంకట్రమణారెడ్డి, సూర్న ఐలయ్య, నలుగొప్పుల రాములు, శెట్టె ఐలయ్య, బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, సోషల్ మీడియా ఇన్‌చార్జిలు రఘు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌ను ఆదరించాలి



హోటల్‌లో పూరీలు వేస్తూ ప్రచారం సాగిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చేర్యాల, నవంబర్ 4 : తెలంగాణలో అన్నివర్గాలకు అండగా నిలుస్తున్న బీఆర్ఎస్‌ను ఆదరించాలని ఏఎంసీ చైర్మన్ సుంకరి మల్లేశంగౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఉల్లెంగల ఏకానందం కోరారు. శనివారం మండలంలోని ముస్త్యాల గ్రామంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పెడుతల ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు వార్డుల్లో విస్తృత ప్రచారం నిర్వహించి బీఆర్ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో పేదల ఇంట్లో వెలుగులు నిండాయని, ప్రతిపక్ష పార్టీలను నమ్మితే రాష్ట్రం అధోగతి అవుతుందన్నారు. బీఆర్ఎస్‌పై కాంగ్రెస్ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలను నమ్మొద్దని, సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోలో అన్నివర్గాల ప్రజలకు సముచిత న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మీస రవితేజ, కొంగరి గిరిధర్, తాటికొండ సదానందం, ఆకుల రాజేశ్‌గౌడ్, మీస పార్వతి, కోతి దాసు, పుప్పాల మహేందర్, శనిగరం లక్ష్మణ్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బీజేపీలను నమ్మి మోసపోవద్దు



ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

వర్గల్, నవంబర్ 4 : కాంగ్రెస్, బీజేపీలను నమ్మి మోసపోవద్దని బీఆర్ఎస్ నాయకులు ప్రజలకు సూచించారు. శనివారం మండలంలోని మీనాజిపేట, తున్కిమక్తాల గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సర్పంచుల ఫోరం మండల అధ్యక్షురాలు సంతోషావెంకటేశం మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతులకు 24 గంటల ఉచిత కరెంట్, రైతుబంధు, రైతుబీమా, సకాలంలో ఎరువులు, విత్తనాలు అందజేస్తున్నదన్నారు. కాంగ్రెస్, బీజేపీలకు ఓటు వేస్తే కష్టాలను కొని తెచ్చుకున్నవాళ్లం అవుతామన్నారు. 60 ఏండ్లలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఏం చేసిందో ఆ పార్టీ నాయకులు చెప్పాలన్నారు. పదేండ్లలో సీఎం కేసీఆర్ తెలంగాణను అన్నిరంగాల్లో అభివృద్ధి చేశారని తెలిపారు. కార్యక్రమంలోఎంపీపీ లతారమేశ్‌గౌడ్, జడ్పీటీసీ బాలమల్లుయాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వేలూరి వెంకట్‌రెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షుడు దేవగణిక నాగరాజు, మండల ఉపాధ్యక్షులు కుమార్‌యాదవ్, గజేశ్, బీసీ సెల్ అధ్యక్షుడు అంబార్‌పేట మురళీగౌడ్, నాయకులు సత్యంయాదవ్, నగేశ్, మీనాజిపేట బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వెంకటేశంగౌడ్ పాల్గొన్నారు.

## విగ్రహాల పునఃప్రతిష్ఠాపనోత్సవం

గజ్వేల్ అర్బన్, నవంబర్ 4 : గజ్వేల్ పట్టణంలోని పాండవుల చెరువు మినీ ట్యాంక్‌బండ్‌పై మూడురోజులుగా కొనసాగుతున్న చెరువుగట్టు కార్యసిద్ధి హనుమాన్, గణపతి విగ్రహ పునఃప్రతిష్ఠాపనోత్సవాలు శనివారంతో ముగిశాయి. 600 ఏండ్ల చరిత్ర గల అతిపురాతన కార్యసిద్ధి హనుమాన్ విగ్రహానికి భక్తుల సహాయ సహకారాలతో నూతన ఆలయాన్ని నిర్మించి విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా స్వస్తిపుణ్యాహవచనము, గణపతిపూజ, అఖండ దీపారాధన, ఋత్విక్వరణము, స్థాపిత దేవతా హవనములు, 108 మందిచే 108 మాలల హనుమాన్ చాలీసా పారాయణ నిర్వహించారు. శనివారం శ్రీపీఠాధిపతి మధుసూదనానంద సరస్వతీస్వామి చేతుల మీదుగా మహాగణపతి, కార్యసిద్ధి హనుమాన్ విగ్రహ, యంత్ర ప్రతిష్ఠ నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో సీతారామ కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ 600 ఏండ్ల అతిపురాతన ఆంజనేయస్వామికి భక్తుల సంకల్పంతో పూర్వవైభవం రావడం సంతోషంగా ఉందన్నారు. దేవుడిని నమ్మినవారికి అంతా శుభమే కలుగుతుందన్నారు. ఆంజనేయస్వామిని పూజిస్తే బుద్ధి, బలం, యశస్సు, ఐశ్వర్యం సర్వం ప్రాప్తిస్తాయన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి, నాయకులు పాల్గొన్నారు.



హనుమాన్ యంత్ర ప్రతిష్ఠ చేస్తున్న శ్రీమధుసూదనానంద సరస్వతిస్వామి